విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 19, డిసెంబరు 2023 8పేజీలు





మరింత మెరుగ్గా పారిశుద్ధ్య చర్యలు చేపట్టండి:కమిషనర్

విశాలాంధ్ర -తిరుపతి : నగరంలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డయల్ యువర్ కమిషనర్ కు 16, స్పందనలో 17 వినతులు వచ్చాయన్నారు. డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని, రోడ్లు మరమ్మత్తులు చేయాలని కోరగా వెంటనే పనులు చేయాలని ఇంజినీరింగ్, పారిశుధ్య అధికారులను ఆదేశించారు. తెలుగు గంగ నీరు సరైన సమయంలో సరఫరా చేయడం లేదని తెలుపగా, ప్రజలకు అందుబాటులో ఉన్న సమయంలో నీరు సక్రమంగా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. నగరం శుభ్రంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని అన్నారు. కాలువల్లో, ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తున్నారని అందువలన డ్రైనేజీ బ్లాక్ అవుతున్నాయని అన్నారు. ప్రజలు కూడా ఆలోచించి మీ ఇంటికి వస్తున్న మా సిబ్బంది తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో ఉప కమిషనర్ చంద్ర మౌలీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, రెవెన్యూ ఆఫీసర్ కే.ఎల్.వర్మ, సేతుమాదవ్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డి. ఈ.లు సంజయ్ కుమార్, శ్రావణి, రవీంద్రా రెడ్డి, రాజు, మహేష్, నరేంద్ర, డిసిపీ.శ్రీనివాసులు రెడ్డి, ఏ.సి.పీ. బాల సుబ్రహ్మణ్యం, సెక్రెటరీ రాధిక, మేనేజర్ చిట్టిబాబు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం విస్తృత ఏర్పాట్లు

- టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : వైష్ణవాలయాల సంప్రదాయాలను పాటిస్తూ తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుండి జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వారం 10 రోజుల పాటు తెరచి ఉంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తామని, ఇందుకోసం విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాట్లపై వివిధ విభాగాధిపతుతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ డిసెంబరు 23న తెల్లవారుజామున 1.45 గంటలకు వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభించి, జనవరి ఒకటో తేదీ రాత్రి 12 గంటలకు మూసివేస్తామన్నారు. అదేవిధంగా ఇతర వివరాలను ఈవో తెలియజేశారు.- తిరుమలలోని క్యూలైన్లలో ఎక్కువ సేపు వేచి ఉండకుండా శ్రీవారి దర్శనం చేసుకోవడానికి వీలుగా డిసెంబరు 22వతేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి తిరుపతిలోని 9 కేంద్రాలలో 90 కౌంటర్ల ద్వారా కోటా పూర్తయ్యేంత వరకు మొత్తం 4,23,500 సర్వదర్శనం టోకెన్లు మంజూరు చేస్తాం.- తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, గోవిందరాజస్వామి సత్రాలు, భూదేవి కాంప్లెక్స్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, జీవకోన హైస్కూల్, భైరాగిపట్టెడలోని రామానాయుడు హైస్కూల్, ఎంఆర్ పల్లిలోని జడ్‌పి హైస్కూల్‌లో ఉచితంగా సర్వదర్శన టోకెన్లు పొందవచ్చు.- డిసెంబరు 22వ తేదీకి సంబంధించిన ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు చేయడమైనది.- దర్శన టోకెన్లు గల భక్తులకు మాత్రమే తిరుమలలో గదులు కేటాయించడం జరుగుతుంది. తిరుమలలో గదులు పరిమితంగా ఉన్న కారణంగా ఈ పర్వదినాలలో భక్తుల రద్దీ దృష్ట్యా తిరుపతిలో గదులు పొందాల్సిందిగా భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నాం.- గతంలో వలెనే ఈ సంవత్సరం కూడా స్వయంగా వచ్చే ప్రోటోకాల్ విఐపిలకు, కుటుంబ సభ్యులకు పరిమిత సంఖ్యలో మాత్రమే బ్రేక్ దర్శనం ఇవ్వబడుతుంది. 10 రోజుల పాటు సిఫారసు లేఖలు స్వీకరించబడవు.- వైకుంఠ ద్వార దర్శన ఫలితం 10 రోజులు పాటు ఉంటుంది. కావున విఐపిలు, ఇతర భక్తులు పది రోజుల్లో ఏదో ఒకరోజు దర్శనం చేసుకోవడానికి ప్రణాళికలు రూపొందించుకోవాల్సిందిగా కోరడమైనది.- టోకెన్లు, టికెట్లు పొందిన భక్తులను 24 గంటలు ముందు మాత్రమే తిరుమలకు అనుమతిస్తారు. - టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావచ్చు. కానీ దర్శనం ఉండదు. వారు తలనీలాలు సమర్పించి ఇతర సందర్శనీయ ప్రాంతాలను దర్శించుకోవచ్చు.- దర్శన టోకెన్లు పొందిన భక్తులు తమ టోకెన్లపై సూచించిన తేదీ, సమయానికే శ్రీవారి దర్శనానికి రావాలని విజ్ఞప్తి.- దూరప్రాంతాల్లో ఉన్న భక్తులు టీటీడీ వెబ్‌సైట్, ఎస్వీబీసీ, ఇతర మాధ్యమాల ద్వారా టోకెన్ల లభ్యత తెలుసుకున్న తరువాతే తిరుమల ప్రయాణం ఖరారు చేసుకోగలరు.ప్రత్యేక కార్యక్రమాలు- వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.- వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4.30 నుండి 5.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తాం.- నాదనీరాజనం వేదికపై ఏకాదశి రోజున విష్ణుసహస్రనామ పారాయణం ఉంటుంది. అదేరోజు గీతాజయంతి రావడంతో భగవద్గీత అఖండపారాయణం కూడా నిర్వహిస్తాం.పౌరాణిక వైశిష్ట్యం- పురాణాల ప్రకారం వైకుంఠ ద్వార దర్శనం విశిష్టత ఇలా ఉంది. దేవలోకంలో శ్రీమహావిష్ణువుకు ఒక రోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని అర్థం. అదేవిధంగా అక్కడ పగలు 12 గంటలు ఇక్కడ 6 నెలలు ఉత్తరాయణం, రాత్రి 12 గంటలు ఇక్కడ 6 నెలలు దక్షిణాయణం. - దేవలోకంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30 రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తున్నాం. తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో 40 నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది దేవలోకంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజు జరిగే ప్రక్రియ. భూలోకం కాలమానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియగా కనిపిస్తుంది.- ఈ 40 నిమిషాలు భూలోకంలో 10 రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాలలో ఈ 10 రోజులలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకుంటే శ్రీమహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుంది అనేది నమ్మకం. కాబట్టి వైకుంఠ ద్వార దర్శనం ఈ 10 రోజులలో ఏరోజు చేసుకున్నా అన్ని రోజులూ సమానమే. భక్తులు ఈ విషయాన్ని గమనించి దర్శనానికి రావాల్సిందిగా విజ్ఞప్తి.10 రోజుల్లో ఎప్పుడు దర్శించుకున్నా ఒకే ఫలితం : శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు శ్రీ వేణుగోపాల దీక్షితులు శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనం విశిష్టతను తెలియజేశారు. 10 రోజుల్లో ఎప్పుడు దర్శించుకున్నా ఒకే ఫలితం ఉంటుందని వెల్లడించారు.ఈ సమావేశంలో జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన గోవిందరాజ దీక్షితులు, ఎస్వీబీసీ సీఈవో షణ్ముఖ్ కుమార్, సిఎఓ శేషశైలేంద్ర, ఎస్ఇ-2 జగదీశ్వర్ రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వమే కొనసాగించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో పలు పార్టీ నేతలు డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని పూర్తిగా ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నందుకు వ్యతిరేకంగా అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ చొరవ తో సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జనసేన నాయకులు యశ్వంత్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ .నాగరాజు , సిపిఎం జిల్లా కార్యదర్శి వాడగంగరాజు,జనసేన పార్టీ జిల్లా నాయకులు ఎన్ .దయారాం ,బహుజన సమాజ్ పార్టీ నాయకులు లోకనాదం , లోక్ సత్తా పార్టీ నాయకులు రాంబాబు లు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా కేంద్రమైన చిత్తూరులోనీ ప్రభుత్వం ప్రధాన ఆస్పత్రినీ ఇప్పటికే లీజు కు ఇవ్వడమే కాకుండా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని కూడా పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి పేద సామాన్య, మధ్య తరగతి ప్రజలకు వైద్య సౌకర్యన్ని ప్రభుత్వం దూరం చేస్తున్నదని ధ్వజం మెత్తారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేట్ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలనీ అలాగే చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి ఏకైక ప్రభుత్వ ఆసుపత్రిని తరలించకుండా ప్రభుత్వ మెడికల్ కాలేజీ గా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. చిత్తూరులో ఉన్నటువంటి ప్రభుత్వం ఆసుపత్రిని తరలించకుండా ప్రైవేటు వ్యక్తులకు అప్ప చెప్పకుండా చిత్తూరు జిల్లా ప్రజల ఓట్లతో అధికారం లోకి వచ్చినా చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి ఎంపీ, ఎమ్మెల్యేలు మంత్రులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వమే కొనసాగించే విధంగా పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది.చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రి పై రేపు అమరావతిలో జరుగుతున్న సమావేశంలో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనసాగించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ముందు అఖిలపక్ష పార్టీల నాయకులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు నాయకులు తెలిపారు.సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్, జనసేన నాయకులు దేవినేని యశ్వంత్ ,ఏఐటీయూసీ నాయకులు దాసరి చంద్ర, సేన నాయకులు ప్రజాసంఘాల నాయకులు కే.మణి , ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఎం .సుబ్రహ్మణ్యం ,ఎస్ గుర్రప్ప ,మహిళా సమాఖ్య జిల్లా నాయకులు కే విజయ గౌరీ, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు ధనుంజయ, జనసేన నాయకులు లోచన్, పుష్ప, వెంకటేష్ ,మహిళా సమైక్య నగర నాయకులు జమీలాబీ ,కుమారి , కోమల, ఏఐవైఎఫ్ నాయకులు బాలాజీ రావు, రమేష్ బాబు,,జయశంకర్ , రిషికేశవ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం:మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డా.వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ క్రింద పేద వారికి ఉచితంగా వైద్యం అందిస్తోందని, వైద్య ఖర్చు పరిమితిని ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి రూ.25 లక్షలకు పెంచారని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూ గర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రి వెలగపూడి సిఎం క్యాంప్ కార్యాలయం నుండి మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సచివాలయం నుండి మంత్రి తో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్, ఎస్.పి రిషాంత్ రెడ్డి, నగర మేయర్ అముద, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ కెజే శాంతి లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జబ్బులతో బాధపడుతున్న పేద, మధ్య తరగతి వారికి డా.వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మన రాష్ట్రం, పొరుగు రాష్ట్రాలలో గల కార్పొరేట్ ఆసుపత్రులలో దాదాపు 3200 జబ్బులకు ఉచితంగా వైద్యం అందించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఉన్న వైద్య ఖర్చు పరిమితి రూ.25 లక్షల వరకు పెంచిందని, ఈ పథకం పేద వారికి ముఖ్యమంత్రి అందించిన వరం అని తెలిపారు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు డా. వై.యస్.ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితమైన వైద్యం అందించడం జరుగుతున్నదని, ఇప్పటి వరకు డా. వై. యస్. ఆర్ ఆరోగ్యశ్రీ, వై. యస్. ఆర్ ఆరోగ్య ఆసరా క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏడాది దాదాపు రూ.4,100 కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు వహిస్తున్నారని, దీనికి అనుగుణంగా నాడు - నేడుతో ఆసుపత్రులను ఆధునీకరణ, వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, సూపర్ స్పెషాలిటీ వైద్యులను నియమించడం, ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు, వైద్య కళాశాలలో రిసెర్చ్ సెంటర్ లను ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం ఉన్న 11 మెడికల్ కళాశాలల ఆధునీకరణ, నిర్మాణంలో ఉన్న 17 మెడికల్ కళాశాల నిర్మాణపు ఖర్చులు మొత్తం రూ.32,279 ఖర్చు చేశారన్నారు. ఆరోగ్య సురక్ష మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక వైద్య పరీక్షలు చేసిన జిల్లాల్లో చిత్తూరు జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నదని, 2024 జనవరి 2 నుండి ప్రారంభం కానున్న రెండవ విడత కార్యక్రమంను అదే స్థాయిలో నిర్వహించి ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో గత నాలుగున్నర సంవత్సర కాలంలో దాదాపు 33,20,000 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించుటకు రూ.635 కోట్లు, శస్త్ర చికిత్స అనంతరం అందించే ఆరోగ్య ఆసరా ద్వారా 1,30,000 మందికి రూ.62 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. జిల్లాలో 4,73,877 ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేశామని, రెండవ విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమానికి డి ఎం హెచ్ ఓ డా.ప్రభావతి దేవి, జెడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ సుదర్శన్, డిపిఓ లక్ష్మి, డిఐఓ రవిరాజు, చిత్తూరు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డా.అరుణ్ కుమార్, సంబంధింత అధికారులు, కార్పొరేటర్ హరిణి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి ట్యాబ్ లు సిద్ధం

విశాలాంధ్ర - రామచంద్రాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అందించడానికి ట్యాబ్ లు సిద్ధంగా ఉన్నాయని ఎంఈఓ లు మార్కొండయ్య నాయుడు, జయ వేలు అన్నారు. సోమవారం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం నుంచి స్థానిక ఎంఈఓ కార్యాలయానికి 170 ట్యాబ్ లు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలలు కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నెత్తకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,సొరకాయలపాళ్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు టాబ్ లు అందించినట్లు వారు చెప్పారు. వీటిని ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీని ఆదరించండి:బొజ్జల రిషితా రెడ్డి

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి): వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 20వ వార్డులో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల రిషితారెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై వారు ఏకరువు పెట్టారు. వైసీపీ వారు చేస్తున్న అక్రమాలు, దౌర్జన్యాలు గురించి వాపోయారు. ఈ సందర్భంగా బొజ్జల రిషితారెడ్డి మాట్లాడుతూ... వైసీపీ అక్రమాలు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయాలంటే వచ్చే ఎన్నికల్లో తన భర్త వెంకట సుధీర్‌రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, యూనిట్ ఇంచార్జి రామకృష్ణ, వార్డు అధ్యక్షులు బాబు రెడ్డి, నాయకులు సుమతి, మీర్జా, రవీంద్ర నాయుడు, బాలాజీ, బాలు, హేమంత్, గోపి పాల్గొన్నారు.

దేవాలయ భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుడుపల్లి: గుడుపల్లి మండల పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆనంద్ గుడివంక దగ్గర పశువుల మేత బీడు,గుడికి సంబంధించిన దేవదాయ శాఖ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని,ఆదివారం నాడు ఆ భూమిలో బోరు వేయడంతో దానికి నిరసనగా పెద్ద గొల్లపల్లి గ్రామస్తులు, దేవాలయ ధర్మకర్తఅడ్డుకోవడం జరిగింది. సోమవారం నాడు ఈ సమస్యపై తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుప్పం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త డాక్టర్ నరేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలిసి సోమవారం నాడు స్థలాన్ని పరిశీలించి అక్కడే నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తర్వాత గుడిపల్లి మండల తాసిల్దార్ గుర్రప్ప గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, కుప్పం పర్యటనలో భాగంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆర్డీవో గారికి మరియు గుడిపల్లి మండల తహల్దార్ గారికి వెంటనే సమస్యను పరిష్కరించాలని వారికి తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పెద్ద గొల్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

యువగళం ముగింపు సభకు తరలిరావాలి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పుత్తూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ లు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లిలో నిర్వహించబోతున్న యువగళం ముగింపు సభ- నవశకం ఆరంభ సభకు తరలిరావాలని. తెలుగుదేశం పార్టీకుటుంబసభ్యులు,నారానందమూరి-ముద్దన్న అభిమానులకు పిలుపునిచ్చారు 226రోజులు 3132కిలోమీటర్లు, 97నియోజకవర్గాల్లో కొనసాగిన యువగళం పాదయాత్రలో నారా లోకేష్ వైసీపీ అవినీతి పాలనను ఎండగట్టారన్నారు పుత్తూరు మున్సిపాలిటీలోని ప్రతి వార్డు నుంచి కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు భోగాపురం ముగింపు సభకు వెళ్లడానికి-తిరిగి రావడానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 19-12-2023వ తేదీన ప్రత్యేక రైల్ల సౌకర్యం కల్పించడం జరిగిందని తెలియజేశారు వీరందరికీ రాత్రి భోజనం రైలులోనే తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేస్తుందని తెలియజేశారు.ఇవే రైళ్లు సభ ముగిసాక తిరుగుప్రయాణం సాగిస్తాయని తెలియజేశారు.

అంగన్వాడీ కార్యకర్తలచే ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : అంగన్వాడి ఐక్య పోరాట సమితి ధర్నా ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు దనకోటి మునెమ్మ ఉమ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ కోదండయ్య సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర ఐఎఫ్ టీ యు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్ నాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సోమవారం ఉదయం తమ న్యాయమైనా అంటే సమస్యలు పరిష్కారానికి జీతాలు పెంచాలని కోరి అంగన్వాడి వాళ్ళు రోటేకితే అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు అంగన్వాడీ వాళ్లను మహిళలు మహిళలని చూడకుండా చులకనగా బలిసి సమ్మెకు పోయి రోడ్లో కూర్చుంటున్నారని చెప్పడాన్ని తీవ్రంగా కార్మిక సంఘాలు ఖండిస్తున్నది. అంగన్వాడి సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇతర శాఖ ఉద్యోగస్తులను అంగన్వాడి సెంటర్ పై పగలగొట్టి వారికి బాధ్యత ఇవ్వడానికి తీవ్రంగా ఖండిస్తున్నాను ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాము.అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని తక్షణమే అమలు చేయాలన్నారు ఈరోజు సమ్మెను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఈరోజు అంగనవాడి వాళ్ళు కు వ్యతిరేకంగా సచివాలయ ఉద్యోగస్తులను వాలంటీర్లను రెచ్చగొట్టడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము. నగరి ఆర్డీవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాళ్ళకి మద్దతుగా సిఐటియు ఎ ఐ టి యు సి, ఐ ఎఫ్ టీ యురాష్ట్ర నాయకులుసుబ్రమణ్యంయూనియన్ నాయకురాలు విజయ ధనకోటి వరలక్ష్మి మునెమ్మ పంజా వర్దం కస్తూరి విజయ శాంతి భవాని,శోభ ,శైలజ లక్ష్మి,షీలా ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వెలన్ బాషా శేఖర్ సి ఐ టి యు నాయకులు పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

కేసులను నీరుగారుస్తున్న శ్రీసిటీ డిఎస్పిని బదిలీ చేయండి

విశాలాంధ్ర- సత్యవేడు:బాధితులకు న్యాయం చేయకుండా కేసులను నీరుగారుస్తున్న శ్రీసిటీ డిఎస్పి జగదీష్ నాయక్ ను వెంటనే బదిలీ చేయాలని సిపిఎం పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్దన్ డిమాండ్ చేశారు.కేసులో దర్యాప్తు నత్తనడకపై సోమవారం బాధితులతో కలిసి శ్రీసిటీ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా దాసరి జనార్దన్ మాట్లాడుతూ శ్రీసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంటున్న పలు నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తులో పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడంతో బాధితులకు న్యాయం ఎండమావిగానే మిగులుతున్నట్టు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.శ్రీసిటీ పోలీస్ స్టేషన్లోనే సిఐగా పనిచేసిన జగదీష్ నాయక్ ఇక్కడే డీఎస్పీగా పదోన్నతి పొంది ఏళ్ల తరబడి పాతుకుపోయారని ఆరోపించారు.తద్వారా ఫిర్యాదుదారులు బలహీనతలు ఆసరా చేసుకుని ఇ క్కడ వస్తున్న కేసులను నీరుగారుస్తూ బాధితులకు న్యాయం చేయకుండా వేధిస్తున్నారాని విమర్శించారు. ఆరునెలలక్రితం సత్యవేడు మండలం రాచపాలెం దళితవాడకు చెందిన కుమార్ను అదే గ్రామానికి చెందిన ఐదుగురు కలిసి హత్య చేశారని మృతుడి భార్య గౌరి శ్రీసిటీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే దానిని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టకనే అనుమానాస్పద మృతిగా కేసునమోదు చేశారన్నారు.దీనిపై బాధ్యత వర్గాలు పలుమార్లు ఆందోళన చేసిన ప్రయోజనం లేకపోయింది అన్నారు.పైగా ఈ కేసుకు సంబంధించి మృతుడు భార్య గౌరికి డబ్బులు ఇస్తామని శ్రీసిటీ డిఎస్పి మధ్యవర్తిత్వం చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ కేసు విషయమై ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్,జిల్లా కలెక్టర్కు బాధితురాలు విన్నవించుకోవడంతో అక్కడ నుంచి ఆదేశాలు వచ్చిన కూడా డిఎస్పి జగదీష్ నాయక్ తనకు ఏమీ పట్టనట్టు వ్యవహరించడంపై ఆయన మండిపడ్డారు.ఇటీవల మల్లవారిపాలెం తూర్పు పంచాయతీకి సంబంధించి ఒక మాజీ సర్పంచ్ పైఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయితే ఇంతవరకు అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యమేమిటన్నారు. శ్రీసిటీ పారిశ్రామికవాడలో జరుగుతున్న అనేక దొంగతనాల కేసులో కూడా విచారణ చేపట్టకుండా కాలయాపన చేయడంపై విమర్శించారు. ఈ నేపథ్యంలో తక్షణమే శ్రీసిటీ డిఎస్ జగదీష్ నాయక్ పై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. తదనంతరం బాధితులతో కలిసి సిపిఎం నాయకులు ఎస్సై హరి ప్రసాద్కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రమేష్,నాయకులు మున స్వామి, మురళి, శేఖర్, బాధితురాలు గౌరి,వరాలయ్య, కోనయ్య హరినాథ్ చిన్నిపై, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విచిత్ర వేషధారణలు

విశాలాంధ్ర - కార్వేటినగరం :బంగారమ్మ జాతరను పురస్కరించుకుని సోమవారం మొక్కులున్న భక్తులు వివిధ వేషధారణలో చూపరులను ఎంతో ఆకట్టుకున్నారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఆకట్టుకునే విధంగా నృత్యాలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకుని బంగారమ్మకు కర్పూరహారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు.

ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రారంభం

విశాలాంధ్ర-పలమనేరు: పట్టణ సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, మైనార్టీ నాయకులుపాఠశాలదాతఎస్ కే ఎస్ జాఫర్, ఎంఈఓ లీలారాణి, బాలసుబ్రమణ్యం, గారి చేతులు మీదుగాజడ్పీహెచ్ఎస్ఉర్దూ ఉన్నత పాఠశాలను ప్రారంభించారు.ఉన్నత పాఠశాల ప్రారంభమైన సందర్భంగా ఇందిరమ్మ కాలనీ సందుతల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.మూడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కల నిజమైందని తెలిపారు. 20 మంది విద్యార్థులను 9వ తరగతినందుచేరిన వారినిపాఠశాలప్రధానోపాధ్యాయులు అన్సర్ తెలిపారు. నూతనంగా ఉర్దూ ఉన్నత పాఠశాల ఇందిరమ్మ కాలనీ సందర్భంగా ఏపీపీటీవి నాయకులు ఏ.మునాఫ్,మునీర్, జలందర్, సమీవుల్లా, రబ్బాని, సాలెహా, మహమూదుల్లా షా, ఆర్ యు టి ఏ నాయకులు తదితరులు శు భాకాంక్షలుతెలిపారు.శ్రీపురం సీతారామయ్య 10,వేలు విలువగల స్పోర్ట్స్ మెటీరియల్ ఎం ఏ టి ఎస్ఉచితంగా అందించారు.ఈ కార్యక్ర మంలో ఎంఆర్పి సిబ్బంది, తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాగి రేకులు టెండర్ కమ్ వేలం

విశాలాంధ్ర -తిరుపతి : తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలకు హుండి ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన సిల్వర్ కోటెడ్ రాగి రేకులు జనవరి 4న టెండర్ కమ్ వేలం (ఆఫ్‌లైన్) వేయనున్నారు.ఇందులో సిల్వర్ కోటెడ్ రాగి రేకులు (5,400 కేజీలు) - 27 లాట్లు వేలానికి ఉంచారు.ఇతర వివరాలకు తిరుపతిలోని హరేరామ హరేకృష్ణ రోడ్డులో గల టీటీడీ మార్కెటింగ్ కార్యాలయం (వేలం) 0877-2264429, నంబర్లలో కార్యాలయం పని వేళల్లో, టీటీడీ వెబ్‌సైట్ సంప్రదించగలరు.

నిరుద్యోగులకు భవిష్యత్తు నిర్దేశించేదే 'యువగళం'

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: నిరుద్యోగులకు భవిష్యత్తు నిర్దేశించేదే యువగళం అని తెలుగుదేశం పార్టీ నాయకురాలు బొజ్జల రిషితారెడ్డి అన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని కైలాసగిరి కాలనీ సమీపంలోని బంగారమ్మగుడి వద్ద అమ్మవారికి పూజలు చేసి 3,132 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమానికి బొజ్జల రిషితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు తీసుకొచ్చే దిశగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర 226రోజులు కొనసాగి 3,132 కిలోమీటర్లు పూర్తిచేసుకుని... 70సభలు నిర్వహించి కుల మతాలకు అతీతంగా ముఖాముఖి కార్యక్రమాలు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర ప్రజల విన్నపాలు, బాధలు స్వీకరించి వారి మన్ననలు పొందారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని బలపరిచే దిశగా ఓటర్లు కృత నిశ్చయంగా ఉన్నారన్నారు. పరదాల చాటున పరిపాలన సాగిస్తున్నటువంటి జగన్మోహన్ రెడ్డికి శాశ్వతంగా పరదాల చాటుకు పంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్, చెంచయ్య నాయుడు, వజ్రం కిషోర్, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, సుమతమ్మ, మల్లీశ్వరి ,సుబ్బయ్య ,కుమారి, యశ్వంత్, అనిత పాల్గొన్నారు.

అంగడివాడలకు కాంగ్రెస్ మద్దతు

- న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి
- కంటికి నల్ల రిబ్బన్తో నిరసన

విశాలాంధ్ర - కార్వేటినగరం : అంగన్వాడీలో గత ఏడు రోజులుగా చేస్తున్న నిరావాదిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తూరు జిల్లా డిసిసిబి అధ్యక్షులు పోటీగారి భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం కార్వేటిన గరంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు చేస్తున్న నిరసన సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి భాస్కర్ మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు అడగడం సభామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నెలకు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. న్యాయమైన కోరికలు ప్రభుత్వం చర్చలకు పిలిచి పరిష్కరించాలన్నారు. అదేవిధంగా కార్వేటినగరం నుండి ఐసిడిఎస్ కార్యాలయం ర్యాలీ చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ఆవరణం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లకు మూడు మండలాలకు చెందిన వారు పాల్గొన్నారు. సిఐటియు కార్యదర్శి మమత, ఏఐటీయూసీ కార్యదర్శి రాధమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఇకనైనా తమ న్యాయమైన కోరికలు వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, దినకర్ బాబు,కన్నన్, గౌతమ్, పుష్ప రాజ్, సుబ్రహ్మ ణ్యం,తులసి మని, అంగన్వాడి సంఘ నాయకులు రాణి నాగమ్మ యువరాణి, లక్ష్మినరసమ్మ, కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీ రంగరాజ పురం మండలాలకు చెందిన వారు పాల్గొన్నారు.

పేదవాళ్ల కడుపు నింపుతున్న అన్నా క్యాంటీన్

విశాలాంధ్ర - గుడిపాల :చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండలం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ఈరోజు 157వ రోజు, మండల పార్టీ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు, రోజు రోజుకు అన్నా క్యాంటీనుకు విశేష ఆదరణ లభిస్తుఉండటం వలన శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు సంతోషం వ్యక్తం చేసారు. ప్రతి రోజూ 150-200 మంది పేదవాళ్ల కడుపు నింపుతున్న అన్నా క్యాంటీన్. ఈ కార్యక్రమము లో వల్ల మూడి చంద్రశేఖర్ నాయుడు, మధుర డెవలపర్స్ బెంగళూరు వాస్తవ్యులు వారిచే భోజన వితరణ చేయ బడినది ఇందులో పాల్గొన్న నాయకులు సుబ్రహ్మణ్యం , కిట్టు , మురళి నాయుడు, శంకర్, స్వామి , ఎత్తురాజుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తెదేపా కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం: మండల పరిధిలోని మనేంద్రం గ్రామ పంచాయతీ కి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త రాజప్ప మరియు నారాయణ పురం తాండా గ్రామానికి చెందిన గోపాల్ నాయక్ ఇరువురు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి తదితరులు మృతులకు నివాళులర్పించి మృతుల కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగింపు

విశాలాంధ్ర వార్త కథనంపై రెవెన్యూ అధికారుల స్పందన

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం దాసుకుప్పం పంచాయితీ చెన్నేరి గ్రామానికి సరిహద్దున ప్రభుత్వ భూమి ఆక్రమణకు విముక్తి లభిం చింది. "చెన్నేరి సరిహద్దున ప్రభుత్వ భూములు గోవిందా.. అనే శీర్షికన విశాలాంధ్ర దినపత్రికలో వార్తా కథనం ప్రచురితమయ్యింది.దీనిపై స్థానిక తహసిల్దార్ షేక్ జరీన ఎట్టకేలకు స్పందించారు.చెన్నేరి సరిహద్దున ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కంచె వేసిన వారే తహసిల్దార్ షేక్ జరీన ఆదేశాల మేరకు కంచెను తొలగించారు.దీంతో కబ్జా కోరల నుంచి ప్రభుత్వ భూమికి విముక్తి లభించింది.కబ్జాలపై రెవెన్యూ అధికారులు తీసుకున్న చర్యల పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మిథున్ రెడ్డి సహకారంతో

అభివృద్ధి చేశాం

---- మున్సిపల్ చైర్మన్ హలీం భాష ----

విశాలాంధ్ర - పుంగనూరు:-పట్టణంలోని 16వ సచివాలయ పరిధిలో ఉన్న శాంతినగర్ ప్రాంతంలో రాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూ షణం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మున్సిపల్ చైర్మన్ హలీం భాష వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది వాడవాడల ప్రజలు బ్రహ్మ రథం పడుతూ పై కార్యక్రమానికి మద్దతు తెలిపారు వారు ఇంటింటా తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం వల్ల ప్రజలు అందుకున్న లబ్ధిని వివరించడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ రాష్ట్రానికి జగనన్న అవసరమన్నా ఆవశ్యకతను ప్రజలు తెలుసుకోవాలని తెలిపారు జగనన్న అధికారంలో ఉండడం వలన ప్రైవేట్

పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నాడు నేడు ద్వారా కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు అంతేగాక ప్రజా ఆరో గ్యాన్ని కాపాడడం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకే వెళ్లి ఆరోగ్య సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు ప్రతి ఒకరు చదువు కోవాలనే ఉద్దేశంతో ప్రతి తల్లి ఖాతాలో 15వేల రూపాయలు నగదును జమ చేయడం జరిగిం దన్నారు వైయస్సార్ ఆసరా ఇచ్చి ప్రతి మహిళను ఆదుకుని వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడం జరి గిందన్నారు సచివాలయ వాలంటరీ వ్యవస్థను తెచ్చి ప్రజల వద్దకే పాలన అందించడం జరిగిందన్నారు జగనన్న చేదోడు వాదోడు జగనన్న నేస్తం ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా లును ప్రజలుకు అంకితం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరలా గెలిపించుకొని మరెన్నో సంక్షేమ పథకాలను ప్రజలు అందుకోవాలని కోరడం జరిగింది పట్టణ 31 వార్డులలో అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఎప్పటికప్పుడు నిధులు సమకూర్చిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి పట్టణ ప్రజలంతా అండగా ఉండి రాబోయే 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పట్టణ అధ్యక్షులు గంగారపు జయరాం పట్టణ సచివాలయాల కన్వీనర్ వరదారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహంపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర - పుంగనూరు:- పట్టణంలోని పాత ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ఉన్న సందులో ఒక నివా సంలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు సిఐ రాఘవరెడ్డి తన సిబ్బందితోపాటు విఆర్ఓలతో కలిసి దాడులు నిర్వహిం చడం జరిగింది ఈ దాడులలో నిర్వా హకులు సి శాంతమ్మ ఎస్ కవితను అదుపులోకి తీసుకుని విచారించిన పార్వతీపురానికి చెందిన భారతి మదనపల్లి చెందిన కృష్ణవేణి ద్వారా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తెలపడం తో ఇద్దరు నిర్వాహకులపై కేసు నమో దు చేసి వారిని రిమాండ్కు తరలిం చడం జరిగింది వ్యభిచార గృహాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని శ్రీ రాఘవరెడ్డి హెచ్చరించారు.

స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజా సమస్యలకు

ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత

విశాలాంధ్ర - తిరుపతి: సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు క్రైమ్ అదనపు ఎస్పీ విమలకుమారి నిర్వహిం చారు. ప్రజల నుండి ఫిర్యాదుల ను స్వీక రించి, వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విష యాలను ఖుశలంగా అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికా రులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ కల హాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు మరియు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్పీ కార్యాల యానికి జిల్లా నలుమూ లల నుండి సుమారు "66" మంది వారి సమస్యలను స్పందన ద్వారా విన్నవిం చుకున్నారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్ల నందు పిర్యాదు చేయవచ్చని వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించి, పరిష్కరించడం జరుగుతుందనీ కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తిరుపతిజిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి టౌన్, రేణిగుంట రోడ్డు, అన్నపూర్ణ నిలయం ప్లాట్ నెం.302లో నివాసముండు లేట్ ఆర్.రాజేంద్రప్రసాద్ గారి కుమారుడు ఆర్.రవికాంత్ గారి తరపున తెలియజేయడం ఏమనగా!

నా క్లయింట్ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, ఎస్.వి.యూనివర్సిటీ పోస్ట్, ఎస్.వి.యు నాన్‌టీచింగ్ కాలనీలో నివాసముండు పోలిశెట్టి శిద్దయ్య గారి కుమారుడు పోలిశెట్టి వెంకటాచలపతి గారి దగ్గర తేది: 11.12.2009న స్వాధీనానుభవ విక్రయ అగ్రిమెంటు పొంది పూరా విక్రయధనం చెల్లించి యున్నారు. సదరు ఆస్తి నా క్లయింట్ రిజిష్టరు చేసుకొనుటకు పోలిశెట్టి వెంకటాచలపతిని పలుసార్లు సంప్రదించగా అందుబాటులోకి రానందున సదరు పోలిశెట్టి వెంకటాచలపతి గారు నా క్లయింట్‌కు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని 15 రోజులలోగా రిజిష్టర్ చేసి ఇవ్వని యెడల నా క్లయింట్ ఆర్.రవి కాంత్ గారు సదరు ఆస్తి విషయమై చట్టపరముగా స్వాధీనపరచుకొను చర్యలు తీసుకొనగలము.

షెడ్యూలు:- 1వ అయిటం: చిత్తూరు డి., శ్రీ బాలాజి రి.డి., తిరుపతి, చంద్రగిరి సబ్‌డి., తిరుపతి రూరల్ మండలము పేరూరు గ్రామ పంచాయతీ నెం.53రు పేరూరు గ్రామ లెక్క దాఖలా సర్కారు పుంజ సర్వేనెం.544/1 మరియు 545-1ర్లులో నాకు హక్కు కలిగిన ఎ.0-33.33 సెంట్లు గల భూమిలో నేను ఇదివరలో ఇతరులకు విక్రయించిన చ.గ.861లు పోను నిల్వ చ.గ.606.972 గల జాగాకు హద్దులు మరియు విస్తీర్ణము వివరములు తూర్పు: హరిదాసురెడ్డి గారి భూమి, పడమర: కుప్పిరెడ్డి గారి భూమి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: నేను ఇదివరలో ఇతరులకు విక్రయించిన జాగా. ఈ నాలుగు హద్దుల మధ్యన గల చ.అ.7749లు లేక చ.గ.861లు లేక 215.25 అంకణములు లేక ఎ.17.78సెంట్లు గల జాగా పూరాన్నూ.

2వ అయిటం: చిత్తూరు డి., శ్రీ బాలాజి రి.డి., తిరుపతి రేణిగుంట సబ్ డి., రేణిగుంట మండలము, కరకంబాడి గ్రూపు ఆర్.అగ్రహారం గ్రామలెక్కదాఖలా సర్వే నెం.657/4లో ఎ.1.22 సెంట్లు, సర్వేనెం.357/5లో ఎ.0.48 సెంట్లు, సర్వే నెం. 357/11ఎలో ఎ.0.46 సెంట్లు, సర్వేనెం.357/11బిలో ఎ.1.37 సెంట్లు, సర్వేనెం. 357/12లో ఎ.0.62 సెంట్లు, సర్వేనెం.357/13లో ఎ.0.71 సెంట్లు, సర్వేనెం. 357/14లో ఎ.0.85 సెంట్లు, సర్వేనెం.357/15లో ఎ.0.57 సెంట్లు మరియు సర్వేనెం.357/16లో ఎ.0.53 సెంట్లు అంతు విస్తీర్ణం ఎ.6-81 సెంట్లు గల భూమిలో నేను ఇది వరలో అందజేసిన ఎ.5-10 సెంట్లు భూమి పోను నిల్వ ఎ.1-71 సెంట్లు గల భూమికి హద్దులు: తూర్పు : లోగడ నేను యస్.మునిరత్నం గారికి విక్రయించిన భూమి, పడమర: ఇస్మాయిల్ సాహెబ్ గారు లోగడ ఇతరులకు విక్రయించిన భూమి,ఉత్తరం: చెరువు మరియు డాక్టర్ రమణయ్య భూమి, దక్షినం: గోపిచంద్ గారి భూమి. ఈ మధ్యగల పై కనిన సర్వేనెంబరులో కనిన ఎ.1-71 సెంట్లుకు హె.0.691ర్లు గల వ్యవసాయ భూమి పూరాన్నూ.

సి.రాజేంద్ర, అడ్వకేట్,
1) ప్లాట్ నెం.217, బ్లాక్ నెం.2, శ్రీనివాసం అపార్ట్‌మెంట్, కెఎల్‌యు రోడ్డు, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా - 522503
2) డి.నెం.18-1-7/ఎ(18-35-ఎస్6-302), శ్రీ పద్మావతి వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, రామచంద్రనగర్, కపిలతీర్థం సర్కిల్ దగ్గర, తిరుపతి - 517507
సెల్: +91 81796 56602

BEFORE THE ARBITRATOR FOR CENTRAL CHENNAI CHIT FUND CASES COURT,
Integrated Office for Complex for Commercial Tax and Registration Department, Ground Floor, Veterinary Hospital Complex, Annasalai, Nandanam, Chennai - 600035
ARC No.211/2023

Sree Gokulam Chit & Finance Company (P) Ltd., No.49, Arcot Road, Kodam bakkam, Chennai - 24 ...Disputant
Versus
A.Nagaraju & Another ... Opponents

NOTICE TO OPPONENTS

Opponent No.1: A.Nagaraju S/o. Venkata Subbaiah, No.18-36-S3-150, ANR Towers, Yashodha Nagar, K.T.Nagar, Tirupati - 517501
Opponent No.2:- Siva Malleswari W/o. Nagaraju.A., No.18-36-S3-150, ANR Towers, Yashodha Nagar, K.T.Nagar, Tirupati - 517501

Take notice that the above Arbitration case filed by Disputant Company for recovery of Rs. 8,27,130/- together with further interest and case is posted on **11/01/2024**

Therefore you are requested to appear before the learned Arbitrator for Chit Fund Cases, Central Chennai, Chennai-35 on **11/01/2024 at 11.00 AM** in person failing which the above case will be heard and decided exparte.

K.AANCHANA, B.A., LL.B.,
Advocate, Chennai

IN THE COURT OF THE HON'BLE ASSISTANT COM-MISSIONER AT KOLAR
R.A.NO. 355/2017
BETWEEN
Venkatappa ... Appellant.
AND
Smt. Ramalakshmamma, ...Respondents.

NOTICE TO THE RESPONDENTS 4, 6,7,AND 8 THROUGH PAPER PUB-LICATIONS

4). Smt. Susheelamma, W/o Venkataramappa, Major, Resident of Ramachariaplli, Madanapalle Taluk, Chittoor District, Andhra Pradesh.
5). Smt. Munirathnamma, W/o. Manjunatha, Major,
7). Smt. Bhagyamma, W/O Chalapathi, Major,
8). Smt. Parvathamma, W/o Auto Balaji, Major

Respondents 6 to 8 are children of Late Krishnappa and are residents of C/o Bata Muniswamy, Bheemaganapalli Village, Punganoor Taluk, Chittoor Dist, Andhra Pradesh.

Whereas, the appellant has filed the above appeal against the respondents challenging the order of acceptance of mutation in M.R. H4/2016-17 in the name of 2nd Respondent Seenappa S/o. Late Narayanappa relating to S.No. 94 extent 0.01 ¼ guntas, S.No. 95 to the extent of 00.02 guntas, S.No. 99 to the extent of 00.23 guntas, S.No. 105 to the extent of 00.02 ¼ guntas, S.No. 98 to the extent of 00.02 ¼ guntas, S.No. 4/1 to the extent of 00.0 ¼ guntas and S.No. 92/1 to the extent of 00.0 ¼ guntas, all the properties situated at Bellambari Village, Holuru Hobli, Kolar Taluk, and also against the order of acceptance of mutation in M.R. No. H1/2016-17 relating to S.No. 25/2 to the extent of 00.20 guntas of Somashastri Hosur Village, Holuru Hobli, Kolar Taluk., in the name of the 2nd Respondent Seenappa S/o. Late Narayanappa. The appeal notices were sent to you, but the same has not been served on you. Hence, this notice is issued through paper publication.

Whereas, you are hereby summoned to appear before this Hon'ble court on 04.01.2024 at 3:00 P.M. in person or through advocate duly instructed. Otherwise the appeal will be disposed off in your absence.

Given under my seal and signature on this day 22.11.2023 of 2023 at kolar.
//BY ORDER OF THE COURT//
K.S. Narayana Rao,
Advocate for Appellant, Kolar.

యస్.యస్.సి పరీక్షల స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలంలోని సోమవారం ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు నారాయణవనం నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు (ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్), ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ ప్రసాద్ చే విద్యార్థులు కు అందించడంజరిగింది ఆంగ్ల మాధ్యమంలో తయారు చేసిన ఈ పుస్తకం రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యా యులు విషయ నిష్ణాతులైన వారిచే రూపొందించడం జరిగింది. రూపొందించిన మెటీరియల్ లో అన్ని సబ్జెక్టులు విద్యార్థులు కు అత్యంత సులభంగా నేర్చుకోవచ్చు ఎక్కువ మార్కు లు స్కోర్ చేసుకునే అవకాశం ఉంది. వెనుక బడిన విద్యార్థులు కూడా సులభంగా పాస్ కావడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. ఈపుస్తకం ధర 75 -రూపాయలు మాత్రమే అయితే విద్యార్థులు కు 65/-రూపాయలకే అందిస్తున్నామని రాష్ట్ర నాయకులు దాసరి మునెయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పదవతరగతి ఆంగ్ల మాధ్యమం విద్యార్థులు 70 మంది తదితరులు పాల్గొన్నారు.

మెటర్నటీ హాస్పిటల్ ఆవరణలో 500 మందికి అన్నదానం

విశాలాంధ్ర -తిరుపతి : సోమవారం రోజున ఉదయం ఎనిమిది గంటలకు స్థానిక తిరుపతిలోని మెటర్నటీ హాస్పిటల్ ఆవరణలో తిరుపతి లయన్స్ క్లబ్బు అధ్యక్షులు బి .మునికృష్ణ నాయుడు మరియు లయన్స్ క్లబ్ తిరుపతి స్మార్ట్ సిటీ అధ్యక్షులు సోమయ్య సంయుక్తంగా హాస్పిటల్ ఆవరణలో రోగులకు వారి సహాయకులకు ఉచితముగా 500 మందికి అల్పాహారం అందించడం జరిగినది .ఈ సందర్భంగా మునికృష్ణ నాయుడు మాట్లాడుతూ సేవ చేయడంలో చాలా సంతృప్తి ఉంటుంది. అందులోనూ అన్నదానం చేయడం మహాభాగ్యము అన్నారు. అన్ని దానములలో కెల్లా అన్నదానం చాలా గొప్పది .అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నారు. అటువంటి కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ స్మార్ట్ సిటీ వారు గత రెండు సంవత్సరములుగా ప్రతి సోమవారం మెటర్నటీ హాస్పిటల్ ఆవరణలో రోగులకు వారి సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించుచున్నారు. వారు చేస్తున్న ఈ సేవా కార్యక్రమానికి తిరుపతి లయన్స్ క్లబ్ తరపున అభినందనలు తెలియజేస్తూ మేము కూడా వారితో కలిసి ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తిరుపతి కార్యదర్శి ముబారక్ భాషా, రాజేంద్రప్రసాద్, మేరీ, పద్మనాభన్ ,స్మార్ట్ సిటీ క్లబ్బు అధ్యక్షులు సోమయ్య , కార్యదర్శి వికాస్ ,వానాద్రి నాయుడు ,బాబు నాయుడు, సురేంద్రబాబు, సురేష్, శ్రీహరి ,శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టండి

గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర- చంద్రగిరి: "పల్లెల్లో పర్యటిస్తూ.. కనిపించే ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల జనం సానుకూలత వ్యక్తం చేస్తున్నారు.' 'చంద్రగిరి మం డలం ఎం.కొంగరవారిపల్లి పంచాయతీ పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. ముందుగా బీసీ కాలనీలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ జాబితాలను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. గ్రామ శివార్లలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించగా ప్రతి ఇంటా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. అంతటా.. అపూర్వ స్వాగతం. తెలుగుదేశం పార్టీకి కాస్త బలమని చెప్పుకునే గ్రామాల్లో పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి జనం నుంచి అపూర్వ స్వాగతం లభించింది. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల ఆయా గ్రామాల ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హర్షిత్ రెడ్డి మండల అధికారులకు విన్నవిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, పలువురు మండల స్థాయి నేతలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

మీ బిడ్డగా ఆదరించండి..!

తండ్రి అడుగుజాడల్లో నడిచే తనయుడు

గడప గడపలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ అభ్యర్థించారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని కుంట్రపాకం పంచాయతీ పరిధిలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం నిర్వహించగా స్థానిక మహిళలు ఆమె వెంట నడిచారు. చెవిరెడ్డి లక్ష్మీకి ప్రతి గడపలో కర్పూర హారతులతో ఆత్మీయ స్వాగతం లభించింది. ప్రతి ఇంటా మహిళలు చెవిరెడ్డి లక్ష్మీకి కుంకుమ బొట్టు పెట్టి తమ ఇంటి ఆడబిడ్డ గుమ్మం ముందుకు వచ్చినట్టుగా సాదరంగా గౌరవించారు.అనంతరం చెవిరెడ్డి లక్ష్మీ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆదరించారని, వచ్చే ఎన్నికల్లో ఆయన బిడ్డ మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించాలని కోరారు. సేవ చేయాలన్న దృఢ సంకల్పం, జగనన్న సహకారం, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆశయ సాధనకై జనం ముందుకు వచ్చిన మోహిత్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని, తండ్రికి తగ్గ తనయుడుగా అందరికీ అందుబాటులో ఉండి మంచి చేస్తారన్నారు. చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తికి ఆయా గ్రామాల్లో జనం సానుకూలత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శుభ పద్మనాభ రెడ్డి,కరములవెళ్ళి, హుస్సేన్,రఫీ, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్కారు దిగి రాకుంటే

సమ్మె ఉధృతం

అంగన్వాడీ కార్యకర్తల హెచ్చరిక

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: సర్కారు దిగి రాకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తామని అంగన్వాడీ కార్యకర్తలు హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనే లక్ష్యంగా వారం రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం వారు శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సుమారు వెయ్యిమందికి పైగా అంగన్వాడీలు ఈ సమ్మెలో పాల్గొని జగన్ సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో 1వ పట్టణ పోలీసులను ఆర్డీవో కార్యాలయం వద్ద మోహరించారు. అంగన్వాడీల మెరుపు సమ్మెకు సంఘీభావం తెలియజేసిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య మాట్లాడుతూ... పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద చిన్నారులు, బాలింతలు, గర్భవతులు, కిషోర బాలికల సంరక్షణలో అమ్మ పాత్ర పోషిస్తున్న అంగన్వాడీల పట్ల జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకూ, అంగన్వాడీల వేతనాలకు పొంతనే లేదన్నారు. అంగన్వాడీలకు గౌరవ వేతనం కాకుండా... కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండు చేశారు. అంగన్వాడీలకు, ఉద్యోగ, ఆరోగ్య, జీవిత భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా జగన్ ఇచ్చిన హామీలనైనా అమలు చేయమంటూ అంగన్వాడీలు సమ్మెకు దిగితే సచివాలయ ఉద్యోగుల చేత తాళాలు పగలగొట్టించి అంగన్వాడీ కార్యక్రమాలు నిర్వహిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు మున్సిపల్, ఎల్లుండి విద్యుత్, తదుపరి ఇంకో శాఖా ఉద్యోగులు సమ్మెకు దిగితే వారి కార్యకలాపాలను కూడా సచివాలయ ఉద్యోగులతోనే చేయిస్తారా..? అంటూ ప్రశ్నించారు. ఇకనైనా వైసీపీ ప్రభుత్వం తీరు మార్చుకుని యుద్ధ ప్రాతిపదికన అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు పెనగడం గురవయ్య, గంధం మణి, రాజా, సీఐటీయూ, ఐఎఫ్టీయూ అనుబంధ సంఘాల అంగన్వాడీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీచేయాలి

విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్

ఆర్డిఓ కార్యాలయంలో ఏఓకు వినతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి రెండు లక్షల 35 వేల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అభ్యర్థుల వయోపరిమితి 44 ఏళ్లు పెంచాలని కోరుతూ విద్యార్థి సంఘాలు ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ యు ,టీఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయంలో ఏవోకి విద్యార్థి యువజన సంఘాలు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ -1,2 ఉద్యోగాల సంఖ్యను పెంచి నియామక నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి మాట్లాడుతూ అనేక ఏళ్ల నుండి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని, అయితే అభ్యర్థుల వయోపరిమితి మించిపోతున్నందున ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ లో వయోపరిమితుని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల లెక్చరర్ పోస్టులకు ఏపీ సెట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని కోరారు. కేవలం ఎన్నికల ప్రచారం కోస0 కాకుండా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి అన్ని ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాల నుండి డీఎస్సీ నోటిఫికేషన్ రాలేదని, ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో భర్తీ చేస్తున్న అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ నియమామకాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా రోస్టర్ పద్ధతి ప్రకారం భర్తీ కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి జాకీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సురేష్, వినయ్, ఓంకార్, వినయ్, హరి కృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

టైక్వాండో టోర్నమెంట్స్‌లో కేశవరెడ్డి విద్యార్థులు విజయభేరి

విశాలాంధ్ర - తిరుపతి: స్థానిక అంబేద్కర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ , తుమ్మల గుంట లో జరిగిన టైక్వాండో టోర్నమెంట్స్ లో తిరుపతి కేశవరెడ్డి పాంశాల జయా నగర్ బ్రాంచ్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. వారు 16,18,20,25 కిలోల విభాగాలలో బంగారు పథకాలు 4, వెండి పథకాలు 4, కాంస్య పథకాలు 9 సాధించారు. ఈ విధంగా తమ ప్రతిభను చూపి ఆల్ రౌండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీని గెలుపొందారు. మానసిక ఆనందానికి చదువు సంధ్యలు ఎంత ముఖ్యమో, శారీరక సామర్థ్యానికి, స్వీయ సంరక్షణకు ఈ టైక్వాండో పోటీలు ఎంతో ఉపయోగపడతాయని వీరు నిరూపించారు.

వేడుకగా సెమీ క్రిస్మస్ ర్యాలీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ కాళహస్తి పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ సెమీ క్రిస్మస్ ర్యాలీని వేడుకగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి (అంబేద్కర్ సర్కిల్) వి.ఎం.సి.హాల్ , శ్రీ కాళహస్తి పట్టణ పురవీధులు మీదుగా పానగల్ ఆర్చి వరకు సెమీ క్రిస్మస్ ర్యాలీ ఘనంగా జరిగింది, పట్టణ ప్రజల క్షేమం కొరకు ప్రార్థించి, ప్రభువుని గణపరచినట్లు పాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పాస్టర్ జీవమని, అధ్యక్షులు పాస్టర్ అంబ్రోస్, కార్యదర్శి పాస్టర్ రవి డ్యాని, ఉపాధ్యక్షులు పాస్టర్ మణి బాబు, కోశాధికారి పాస్టర్ జోసఫ్, ఉప కార్యదర్శి పాస్టర్ ఎలీషా, పాస్టర్ రఫెల్, పాస్టర్ విజయ్ కుమార్, పాస్టర్ లూకా, పాస్టర్ సేమ్ పాల్, పాస్టర్ యోహాను, పాస్టర్ మోజస్, పాస్టర్ కొండయ్య, పాస్టర్ నతాయేల్, పాస్టర్ లాజరస్, పాస్టర్ ఇమ్మానియేల్ , పాస్టర్ డేనియల్, బ్రదర్ ప్రసాద్, బ్రదర్ తిమోతి, బ్రదర్ ప్రేమ్ సుందరం, బ్రదర్ సాల్మన్, బ్రదర్ రాజేంద్రప్రసాద్, బ్రదర్ భాస్కర రావు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడుల్లో 16 మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలంలో ఓ ప్రైవేట్ లైసెన్సుడ్ ఎర్రచందనం గూడౌన్లో ప్రవేశించి ఎర్రచందనం దుంగలు తీసుకెళు న్న స్మగ్లర్ల ముఠాపై తిరుపతి టాస్క్ ఫోర్స్ అధికారులు స్థానిక పోలీస్ అధికారులు సంయుక్తంగా దాడులు జరిపారు.దాడుల్లో 16 మంది స్మగ్లర్లను అదుపులోకి తీసుకోవడంతో పాటు ఎర్ర చందనం తరలి స్తున్న మినీ లారీ,రెండు కార్లు స్వాధీనం చేసుకుని సత్యవేడు పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసు కుంది.వివరాలు ఇలా సత్యవేడు మండలం కొత్తమారి కుప్పం పంచాయతీ ఇందిరా నగర్ సమీపంలోని చెన్నైకు చెందిన రామచంద్ర నాయుడు మామిడి తోటలో ఓ ప్రైవేటు లైసెన్స్ ఎర్రచందనం గూడౌన్ ఉంది. దీనిపై తమిళనాడుకు చెందిన ఎర్రచందనం స్మగ్లర్లు కొందరు కన్నేశారు.ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఎర్రచందనం గోడౌన్ వద్దకు చేరుకొని అక్కడ మామిడి తోటకు కాపలా దారులను బెదిరించి తాడుతో కట్టివేశారు.తదనంతరం గూడౌన్లోకి ప్రవేశించి అక్కడ నిల్వ ఉంచిన ఎర్రచందనం దుంగలను లోడ్ చేసుకొని వెళ్తుండగా ముందస్తు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు అప్పటికే మాటు వేశారు.ఈ నేపథ్యంలో సినీ పక్కీలో వెంబడించారు.దీంతో చెన్నై మార్గంలో శివారు ప్రాంతం రెడ్ హిల్స్ చెక్పోస్ట్ వద్ద వారిని అదుపులో తీసుకుని,దొంగలు స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడుల్లో 16 మంది స్మగ్లర్లను అదుపులో తీసుకున్నట్లు సమాచారం. మినీ లారీ తో సహా స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలతో రెండు కార్లను సత్యవేడు పోలీస్ స్టేషన్ కు తరలించారు.స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం పాటు రెండున్నర టన్నులు ఉంటుందని సమాచారం.వీటి విలువ కోటి రూపాయలు పైనే ఉంటుందని ఒక అంచనా.టాస్క్ ఫోర్స్ అధికారులు వీటిని స్థానిక పోలీసు అధికారులకు అప్పగించారు.స్మగ్లర్ స్లో తమిళనాడుకు చెందిన ఒక ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నట్లు సమాచారం.దీనిపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది.పోలీసులు వివరాలను వెల్లడించాల్సి ఉంది.

ఆరోగ్యశ్రీపై అవగాహన కలిగి ఉండాలి

---- ఎంపీడీవో సాయి లహరి ----

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : పేద మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో సాయి లహరి పేర్కొన్నారు మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులకు, ఆరోగ్యశ్రీ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి లహరి వైద్య అధికారి మాధవి లు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నూతనంగా ప్రవేశపెడుతున్న ఆరోగ్యశ్రీ పథకం మండలంలోని 28 పంచాయతీలలో అర్హులైన ప్రతి వ్యక్తికి కుటుంబానికి,ఆరోగ్యశ్రీ యాప్ను డౌన్లోడ్ చేయి ంచడం...అలాగే ఈ పథకం ద్వారా వైద్యం ఎలా పొందాలనే దానిపై అర్హులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు.దీంతో పాటు కొత్త ఫీచర్లతో మెరుగైన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ... ఆరోగ్యశ్రీ ద్వారా అందించే వైద్యం పరిధి 25 లక్షల దాకా పెంపును సీఎం జగన్ ప్రారంభించారు. నేటి నుంచి కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీకార్డులు అందించనున్నారు. లబ్ధిదారుల ఫొటో, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్లో పొందుపర్చిన ఆరోగ్య వివరాలతో (ఎబి హెచ్ ఎ) ఐడీలను ప్రభుత్వం అందించనుంది. మండలంలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ సేవలపై అవగాహన కల్పించాల న్నారు.పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన ఉచిత కార్పొరేట్ వైద్యం అందించేందుకు తీసుకొ చ్చిందే డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం. దీనికి మరిన్ని మెరుగులు దిద్దుతూ.. మరింత బలోపేతం చేసే కార్యక్రమాన్ని సీఎం జగన్ లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ పథకం కింద ఇక నుంచి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడానికి సిద్ధం చేస్తున్నారన్నారు, ఈ కార్యక్రమంలో సూపర్ డెంట్ త్రివిక్రమ రావు, ఆరోగ్య సిబ్బంది. సిహెచ్ ఒ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి

కల్యాణోత్సవం

విశాలాంధ్ర - పాకాల : పాకాల పట్టణ సమీపంలోని ఊట్ల వారి పల్లి ఆనంద గిరిపై వెలసి యున్న వల్లి సమేత సుబ్రమణ్య స్వామి వారి ఆలయంలో సోమవారం సుబ్రమణ్య స్వామి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామి జన్మదినమైన షష్టి సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు . స్వామివారి 50 అడుగుల విగ్రహానికి విరాళాలు అందజేసిన దాతలతోపాటు,1, 116 రూపాయలు చెల్లించి భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. కళ్యాణోత్సవం అనంతరం వీరికి కాణిపాక వినాయక స్వామి వారి పెద్ద లడ్డూ తో పాటు ఇతర ప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి, ఈవో యువరాణి కమిటీ సభ్యులు రేవతి ,బాబు రెడ్డి, మమత, మాధవి ,యోగానంద నాయుడు ,లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ట్యాబ్‌లు పంపిణీ

----- 21 న విద్యార్థులకు అందజేత -----

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందిం చుటకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్ లు ను పంపిణీ చేస్తున్నట్లు రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవుల సుబ్రహ్మ ణ్యం అన్నారు మండల కేంద్రంలోని విద్యా వనరుల కార్యాల యంలో సోమవారం.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్లు ఉపాధ్యాయులకు అందించారు. ప్రభుత్వ పాఠశాలలో మరింత మెరుగైన సదుపాయాలతో ట్యాబ్ల పంపిణీకి సర్వం సిద్ధమైంది.వీటిని ఈ నెల 21న విద్యార్థులకు అందించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు మండల విద్యాశాఖ అధికారులు పూర్తి చేస్తున్నారు.

ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలకు ముస్తాబవుతున్న వేదిక

విశాలాంధ్ర - గుడిపాల : రానున్న 21 వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఏర్పాట్లు సందర్భంగా గుడిపాల మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు ఎదురుగ ఉన్న జెడ్. పి. హై స్కూల్ గ్రౌండ్ ను ముస్తాబు చేయుటకు పరిశీలిస్తున్న ఎంపీ. విజయానంద రెడ్డి నేతృత్వంలో పర్యవేక్షణ పై స్థానిక నేతలతో సమాలోచన చేస్తున్న ఈ కార్యక్రమంలో విజయానంద రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు కానుకలు అందజేసి, వారి ఆశీర్వాదాలు ముఖ్యమ ంత్రికి చేరాలని భావిస్తున్నారు. కావున డ్వాక్రా అక్క చెల్లెమ్మలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'నా బిడ్డకు ప్రాణ బిక్ష పెట్టండి'

------- ఓ పేద తండ్రి వేడుకోలు -------

విశాలాంధ్ర-తొట్టంబేడు :"అయ్యా...! మేము కడు నిరుపేదలం. కూలీ చేస్తే కుండకాలాలి. లేదంటే ఎండగాలాలి. అసలే పేదరికంతో అల్లాడుతున్న మా బాబుకు అనారోగ్యం శాపంగా మారింది. ఆ వ్యాధి నయం కావాలంటే రూ.12లక్షలు కావాలని వైద్యులు చెబుతున్నారు. అంత సొమ్ము ఖర్చు చేసే స్తోమత మాకు లేదు. అందుకే దాతలు మానవత్వంతో స్పందించి నా బిడ్డకు ప్రాణ బిక్ష పెట్టండని" ఓ నిరుపేద తండ్రి వేడుకుంటున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం కాసరం దళితవాడకు చెందిన ప్రభాకర్, రమాదేవి దంపతులది చాలా నిరుపేద కుటుంబం. ఈ దంపతులకు దీక్షిత (5), భానుప్రకాశ్ (30) అనే ఇద్దరు సంతానం. కూలీ చేస్తూ వీరిని పోషించుకుంటున్నారు. ఇదిలా ఉండగా భానుప్రకాశ్ ఇటీవల జ్వరం బారిన పడ్డారు. దీంతో వారు శ్రీకాళహస్తి పట్టణంలోని ఓ ప్రైవేటు పిల్లల ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ భానుప్రకాశ్ కు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తరువాత వైద్యం చేశారు. అయినా ఆ చిన్నారికి జ్వరం తగ్గలేదు. అతనికి తెల్ల రక్త కణాలు తగ్గిపోయినందున మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళ్లాలని ఆ ఆస్పత్రి వైద్యులు సూచించారు. వారి సూచనల మేరకు ప్రభాకర్, రమాదేవి దంపతులు తమ కుమారుడు భానుప్రకాశ్ ను తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వారు పరీక్షించారు. చిన్నారికి జ్వరం తీవ్రంగా ఉండటంతో పాటు తెల్ల రక్త కణాలు తగ్గినందున మెరుగైన వైద్యం కోసం చెన్నై లేదా వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తీసుకెళ్లాలని వారు సూచించారు. వారి సూచనలు మేరకు భానుప్రకాశ్ ను వేలూరు సీఎంసీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే ప్రభాకర్ తన స్తోమతకు మించి ఖర్చు చేశారు. భానుప్రకాశ్ ను ప్రస్తుతం వేలూరు సీఎంసీ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ వైద్యులు ఆ బాలునికి చికిత్స చేస్తున్నారు. ఆ బాలునికి ఆరోగ్యం కుదుట పడాలంటే ఆరు మాసాలు ఆస్పత్రిలోనే ఉండాలని వైద్యులు చెబుతున్నారు. ఆ తరువాత మూడేళ్ల పాటు ఆ బాలునికి మందులు వాడాల్సి ఉంటుంది. ప్రస్తుతం భానుప్రకాశ్ వైద్యం కోసం రూ.12లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెబుతున్నారు. అంత సొమ్ము చెల్లించే స్థితిలో ప్రభాకర్ దంపతులు లేరు. అందుకే వారు దాతల సాయం కోరుతున్నారు. దయ గల వారు 6302546845 లేదా9550093821 ఫోన్ నంబర్లలో సంప్రదించి సాయం చేసి తమ బిడ్డ ప్రాణాలు కాపాడాలని ప్రభాకర్ దంపతులు వేడుకుంటున్నారు.

18 సం. లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే వెంకట రమణారెడ్డి

విశాలాంధ్ర – తిరుపతి : 18 సం. లు నిండిన యువత తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే వెంకట రమణారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నందు తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ , హరిత ఆధ్వర్యంలో నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ 18 సం. నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరుగా నమోదు అయ్యి ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకుడిని ఎన్నుకున్నప్పుడే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందని అందులో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఓటరుగా ఇంకా నమోదు కాని విద్యార్థినుల కొరకు శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ లో రేపు మంగళవారం ఓటరు నమోదుకు సంబంధిత ఫారాలు, సంబంధిత అధికారులను పంపడం జరుగుతుందని, ఈ సదవకాశాన్ని సమన్వయంతో వినియోగించుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో విసి భారతి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో దీపప్రతిష్ట

విశాలాంధ్ర –చంద్రగిరి: చంద్రగిరి లో వెలసిన శ్రీమూలస్థానఎల్లమ్మ ఆలయంలో సోమవారం ఉదయం 09 -10 గంటలకు బాలాలయము ముందు దీప స్థంభ ప్రతిష్ట పూజాకార్యక్రమము ప్రారంభమై మధ్యాహ్నము 12.30గంటలకు ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగినది. సదరు కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి సి.ఆర్.తిమ్మారెడ్డి, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర - వరదయ్యపాలెం :వరదయ్యపాళెం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర భాజపా మండల అధ్యక్ష్యుడు పురుషోత్తం ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ పి జ్యోతి అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తూ, అర్హత కల్గిన లబ్ధిదారులను గుర్తించి, వారి వివరాలను నమోదు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్పయాత్ర సాగుతుందని గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమ పథకాల పట్ల అవగాహన కొరవడి, అర్హత ఉన్నప్పటికి సంక్షేమ పథకాలను పొందలేకపోవడాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, అర్హత ఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాల లబ్ది చేకూరేలా ప్రతిష్టాత్మకంగా వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.దీంతో అర్హత ఉన్న లబ్ధిదారులకు మేలు జరుగుతుందని తెలిపారు.మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు,తమ గ్రామ సచివాలయాల్లో జరిగే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమ లక్ష్యాన్ని సాకారం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో బిజేపి నాయకులు జడ్పిటిసి వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రెటరీ బసిరెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటరీలో, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గుడివంకలో ప్రత్యేక షష్టి పూజలు



విశాలాంధ్ర-గుడుపల్లి: గుడిపల్లి మండల పరిధిలోని గుడి వంకలో నెలకొన్న శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, ఆలయ అర్చకులు వీర శేఖరయ్య మాట్లాడుతూ.ఆలయంలో సోమవారం నాడు షష్టి పూజలను నిర్వహించడం జరిగిందని కోరిన కోరికలను తీర్చే దైవంగా భావించే భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, మూడు రాష్ట్రాల కూడలిలో ఉండటంతో ఇటు తమిళనాడు అటు కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో స్వామివారికి నైవేద్యం పూజలు చేసి భక్తులకు అన్నదానం తీర్థప్రసాదాలను ఇవ్వడం జరుగుతుందని అర్చకులు తెలిపారు.

దుర్గ సముద్రంలో వికసిత భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని పంచాయతీ కేంద్రాలైన దుర్గ సముద్రం కాటిపేరి గ్రామాలలో సోమవారం వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు అదేవిధంగా ఉజ్వల్ యోజన గ్యాస్ లబ్ధిదారులకు గ్యాస్ కిట్లు ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందించారు ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి కృష్ణవేణి మెడికల్ ఆఫీసర్ పవన్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు గా ప్రకాష్

విశాలాంధ్ర - పాకాల : ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పాకాల కు చెందిన మాపాక్షి ప్రకాష్ నియమితులయ్యారు. తిరుపతి జిల్లా కాళహస్తి పట్టణంలో జరిగిన ఏఐటీయూసీ ప్రతినిధుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాకాల కు చెందిన ప్రకాష్ ను కౌన్సిల్ సభ్యులుగా నియమించారు. తనపై నమ్మకంతో తనను కౌన్సిల్ మెంబర్‌గా నియమించిన ఏఐటీయూసీ రాష్ట్ర , జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

3వ రోజు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం

విశాలాంధ్ర – చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లు మండలం లోని తిప్పిరెడ్డిగారి పల్లి, జంగావాండ్ల పల్లి, కోట బైలు, రంగన్నగారిగడ్డ, చిన్న గొట్టిగల్లు పంచాయతీలలో 3వ రోజు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా సంక్షేమ, అభివృద్ధి నివేదికల బోర్డ్‌ను ఆ తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగామోహిత్ రెడ్డి గారికి ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు. గుండెల్లో నింపుకున్న అభిమానంతో పార్టీ జెండా ఆవిష్కరణలో పార్టీ కార్యకర్తలు, నాయకులు.మండలం తిప్పిరెడ్డిగారి పల్లి, జంగావాండ్ల పల్లి, కోట బైలు, రంగన్నగారిగడ్డ, చిన్నగొట్టిగల్లు పంచాయతీలలో 3వ రోజు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా సంక్షేమ, అభివృద్ధి నివేదికల బోర్డ్‌ను ఆవిష్కరించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, పార్టీ శ్రేణులు. గుండెల్లో నింపకున్న అభిమానంతో పార్టీ జెండా ఆవిష్కరణలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి, సహదేవ రెడ్డి ,రవి రెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం

ఆర్డీవో సుజనా, మున్సిపల్ కమిషనర్ కే ఎల్ ఎన్ రెడ్డి

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలో ఓటు హక్కు పై అవగాహన, ర్యాలీ కార్యక్రమం సోమవారం పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా నగిరి ఆర్డీవో సృజన పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటే పునాది. కుల, మత, లింగ, జాతి, భాష, అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాల నిండిన పౌరులందరికీ ఓటు వేసే బాధ్యత, హక్కు, భారత రాజ్యాంగం ఆర్టికల్ 320 ద్వారా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిపాల్గొన్నారు.

ఎలక్టోరల్ రోల్స్ యొక్క ప్రత్యేక ఓటరు సవరణ

విశాలాంధ్ర – తిరుపతి : విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి సోమవారం సాయంత్రం ఎలక్టోరల్ రోల్స్ యొక్క ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం – 2024పై ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా అధికారుల సందర్శన, ఈనెల 22- 23 తేదీల్లో విజయవాడలో అందరు కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులు పోలీసు సూపరింటెండెంట్‌లతో సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో వివిధ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాతిరుపతి కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, అడిషనల్ ఎస్పీ వెంకటా రావు, డిఆర్‌ఓ కిషోర్, తదితరులు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ లు కిరణ్ కుమార్,శ్రీనివాసులు,కోదండరామి రెడ్డి,ఎలక్షన్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు

పోరాటం ఆగదు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం మండలంలోని రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ వేతనాలు పెంచాలని ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అందుకు సోమవారం ఉదయం నారాయణ వనం తహసిల్దారు కార్యాలయం వద్ద ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సమస్యలు పరిష్కరించడంలో మొండిగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు, అంగన్వాడి వర్కర్లు గొంతమ్మ కోరికలు అడగడం లేదని ఆయన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయమని డిమాండ్ చేస్తున్నాం. అంగన్వాడి వరకు సమ్మెలో ఉంటుంటే సచివాలయం సిబ్బంది ద్వారా అంగన్వాడి సెంటర్లను తాళాలు పగలగొట్టడం సరైన పద్ధతి కాదన్నారు. అంగన్వాడి వర్కర్లను బెదిరింపులకు గురి చేస్తే బెదరడం లేదని అన్నారు మా సమ్మె వేతనాలు పెంచేంతవరకు పోరాటం ఆగదని అన్నారు, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వాణి పద్మావతి సులోచన నరసమ్మ శాంతి సుబ్బలక్ష్మి సుశీల లతా అంగన్వాడి టీచర్లు ఆయాలు అందరూ తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' ముగింపు సభకు తరలిరండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లె వద్ద ఈ నెల 20వ తేదీ బుధవారం నిర్వహించనున్న 'యువగళం' ముగింపు సభకు అభిమానులు తరలి రావాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 226 రోజులు తరువాత ముగుస్తోందన్నారు. నారా లోకేష్ మొత్తం 3,132 కి.మీ.దూరం నడిచారన్నారు. ఈ సందర్భంగా పోలిపల్లె వద్ద బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి టీడీపీ శ్రేణులు, అభిమానులు తరలివస్తున్నారని ఆయన తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి 2వేల మంది ఈ సభకు వెళుతున్నట్లు విజయకుమార్ తెలిపారు. సభకు వచ్చే వారి కోసం ప్రత్యేక రైలు ఏర్పాటు చేశారన్నారు. ఈ రైలు మంగళవారం మధ్యాహ్నం 1గంటు తిరుపతిలో బయలుదేరి శ్రీకాళహస్తికి మధ్యాహ్నం 2గంటలకు వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో సభకు వచ్చే వారందరూ అరగంట ముందుగానే శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ కు చేరకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సభకు వచ్చే వారి కోసం భోజన వసతి కూడా కల్పించామన్నారు. రైలు దిగిన తరువాత సభ వద్దకు వెళ్లడానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని టీడీపీ శ్రేణులు వినియోగించుకోవాలని విజయకుమార్ కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు చెంచయ్యనాయుడు, రావిళ్ల మునిరాజానాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, పొన్నారావు, పోలూరు శ్రీనివాసులురెడ్డి, సుబ్బయ్య, మునిరాజా యాదవ్, దారా పాండు పాల్గొన్నారు.

కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠ ద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 12.05 గంటల నుండి 2.30 గంట వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం ఏకాంతంగా నిర్వహిస్తారు. వేకువ జామున 2.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 6 నుండి 7 గంటల వరకు బంగారు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు రాత్రి కైంకర్యాలు తిరిగి సాయంత్రం 5 నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. డిసెంబరు 24న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 4 నుండి 5.30 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 5.30 నుండి 7.30 గంటల వరకు తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు చక్రస్నానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డిసెంబరు 23, 24వ తేదీల్లో ఆర్జిత కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసింది. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆలయంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు.

ఎస్వీ సంప్రదాయ ఆలయ శిల్ప కళాశాలలో సాయంత్రం కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర సంప్రదాయ ఆలయ శిల్ప కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను సాయంత్రం కోర్సులలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది.ఏడాది కాలం శిక్షణ కలిగిన సర్టిఫికేట్ కోర్సులైన "సంప్రదాయ కళంకారి కళ" మరియు "శిల్పకళల యందు ప్రాథమిక అంశాలు అనే కోర్సులు నూతనంగా ప్రవేశ పెట్టబడినవి.ఈ కోర్సుల యందు ప్రవేశం పొందేందుకు ఆసక్తి కలిగిన మహిళలు, పురుషులకు కళాశాలలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. పూర్తి చేసిన దరఖాస్తులనుడిసెంబరు 31వ తేదీ సాయంత్రంలోపు కళాశాలలో సమర్పించాల్సి ఉంటుంది. కోర్సులో ప్రవేశం పొందేందుకు 10 వ తరగతి పాసై ఉండాలి. వీరికి గరిష్ట వయో పరిమితి లేదు. ఇతర వివరముల కొరకు ప్రిన్సిపాల్, ఎస్వీ సంప్రదాయ ఆలయ నిర్మాణ శిల్ప శిక్షణ కళాశాల , అలిపిరి రోడ్, బాలాజీ లింక్ బస్ స్టాండ్ ప్రక్కన, తిరుపతి వారిని కానీ , 0877-2264637, మొబైల్ నెం.9866997290 ను సంప్రదించగలరు.

తుఫాన్ బాధితులకు నిత్యవసర వస్తువులు అందించాలి

విశాలాంధ్ర - తిరుపతి :మన ప్రియతమ ముఖ్యమంత్రి జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొన ఈరోజు అనగా సోమవారం సుదర్శన్ నగర్ లో ఉన్న 8వ సచివాలయంలో 14 వ వార్డు కౌన్సిలర్ అరి శంకరయ్య ఆధ్వర్యంలో లో ప్రజల సమస్యలపై స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదవాడికి అవసరమైన వైద్యరంగంలో భారత దేశంలో ఎక్కడా లేనటువంటి ఎన్నడూ లేనటువంటి ఒక గొప్ప కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలి అని ఒకే ఒక ఆలోచనతో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచి దేశంలో ఎక్కడా లేని విధంగా పేదవారికి ఖరీదైన వైద్యం చేరువ చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. ఏ పేదవాడు వైద్యం కోసం అప్పులు కాకూడదని అడుగులు వేస్తున్న ఒకే ఒక మహోన్నత మనసు కలిగిన యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సంక్షేమ పథకాలే జగన్ ను గెలిపిస్తాయి: నేదురు మల్లి

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి మునిసిపాలిటీ పరిధిలో సోమవారం మల్లమ్మ టెంపుల్ సచివాలయంలి మానులాలుపేట పరిధిలోని 12వ వార్డు లో (1వ రోజుగడప గడప కు మన ప్రభుత్వ0రాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే.మన రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ లిబోర్డ్ చైర్మన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు మల్లమ్మ టెంపుల్ సచివాలయం మానులాలుపేట పరిధిలోని 12వ వార్డు లో ఉదయం ప్రతి గడప గడపకు తిరుగుతూలి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడప కుమన ప్రభుత్వంలి కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు.దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని ప్రజలు భరోసా ఇచ్చారు.

అంగన్వాడి వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

మాజీ ఎంపీ చింతామోహన్ డిమాండ్

విశాలాంధ్ర - గూడూరు : అంగన్వాడి వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ముఖ్యమంత్రిని ప్రజలు ఇంటికి పంపించాలని మాజీ ఎంపీ చింతామోహన్ తెలిపారు. గూడూరు పట్టణంలో అంగన్వాడీ వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మె సోమవారం 7వ రోజుకు చేరుకుంది. కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ ఎంపీ చింతామోహన్ దీక్షా శిబిరం వద్దకు చేరుకుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు న్యాయమైన డిమాండ్లు అడుగుతున్నారని ప్రభుత్వం స్పందించేంతవరకు నిరసనను గట్టిగా వినిపించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో టీచర్లకు ఇస్తున్న పే స్కేల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడీ వర్కర్లకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పే స్కేల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ

జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులు రెడ్డి, నాగభూషణం , చంద్రశేఖర్, అరవ పార్వతయ్య, శివకుమార్, మణి, బివి. రమణయ్య, చంద్రయ్య, గోపీనాథ్, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారాపై ఉక్కు పాదం మోపిన ఎస్ఐ

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని ఎస్ఐ రామ్మోహన్ కి అందిన సమాచారం మేరకు ఈరోజు రాసిన పల్లి గ్రామం సరిహద్దుల్లో అటవీ ప్రాంతంలో తమ సిబ్బందితో కలిసి వెళ్లి దాడులు చేయగా సారా తయారీకి నిల్వ ఉంచిన 400 లీటర్ల ఊటను ధ్వంసం చేశారు, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ కౌన్సిలరు జానీబాషా మృతి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలరు, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి షేక్ జానీ బాషా (65) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈయన భౌతిక కాయానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు. జానీ బాషా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. జానీ బాషా అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. అదేవిధంగా ఆయన

చేసిన సేవలను కొనియాడారు. జానీబాషా కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో విజయ్ శేఖర్, టి. శివకుమార్, వెంకట ముని, శివయ్య, గోపి, నాగూరయ్య, రాఘవరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయం అందించండి సారూ

ఆర్డీఓకు నక్కలవారికండ్రిగ గ్రామస్థుల మొర

విశాలాంధ్ర - గూడూరు : ఇటీవల మిచౌంగ్ తుఫాన్ సృష్టించిన భీభత్సంతో నష్టపోయామని నష్ట పరిహారం అందలేదని చిల్లకూరు మండలం నక్కలవారి కండ్రిగ గ్రామస్తులు సోమవారం స్పందన కార్యక్రమంలో ఆర్డీఓను కలిసి మొరపెట్టుకున్నారు. బియ్యంతోపాటు పరిహారం కూడా సగం మందికే అందించారన్నారు. పరిహారం అందరికీ అందేలా చూడాలని వేడుకున్నారు. దీనికి స్పందించిన ఆర్డీఓ ఉన్నతాధికారులతో చర్చించి న్యాయం చేస్తామని బరోసా ఇచ్చారు.

అంగన్వాడీ సమస్యలు కలెక్టర్ దృష్టికి : ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఆర్డీఓ కిరణ్ కుమార్ కు వినతిపత్రం

సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు హెప్సిబా మాట్లాడుతూ ఐదు నెలలుగా జీతాలు, కూరగాయల బిల్లులు, కేంద్రం అద్దె చెల్లించలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని ప్రకటించారని అమలు చేయలేదన్నారు. అఃగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన ఆర్డీఓ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

సూరత్ డైమండ్ బోర్స్‌కు శ్రీసిటీ-హంటర్ డగ్లస్ ఉత్పత్తులు

- భారత ప్రధానిచే భవన ప్రారంభం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : ప్రఖ్యాత హంటర్ డగ్లస్ గ్రూప్‌కు చెందిన హంటర్ డగ్లస్ ఇండియా లిమిటెడ్ సంస్థ భారతదేశ నిర్మాణ రంగంపై చెరగని ముద్ర వేసింది. శ్రీసిటీలో దాని అత్యాధునిక పరిశ్రమలో లుక్సలొన్ బ్రాండ్ పేరుతో తయారయ్యే ఉత్పత్తులను, నాణ్యత, ఆవిష్కరణల పట్ల సంస్థ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తూ, ప్రపంచంలోని అతిపెద్ద కార్యాలయ భవనం అయిన సూరత్ డైమండ్ బోర్స్‌కు సరఫరా చేసింది. దీంతోపాటు, సూరత్ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ భవనం యొక్క సుందరీకరణకు అవసరమైన ఉత్పత్తులను కూడా అందించారు. ఈ రెండు ప్రాజెక్టులను భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాడు ప్రారంభించారు.సూరత్ డైమండ్ బోర్స్ యొక్క ప్రత్యేక ఆకృతిని రూపొందించడంలో హంటర్ డగ్లస్ కీలక పాత్ర పోషించింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కోసం సరఫరా చేయబడిన ఉత్పత్తులలో 150 మి.మీ మాడ్యూల్‌లో 50 %ఇ% 75 అంగుళాల లక్సలోన్ వుడ్ ఫినిషింగ్ రోల్ ఫార్మేట్ మెటల్ బాఫిల్ కూడా ఉన్నాయి. ఈ బాఫిల్స్ ఆక్షణీయంగా ఉండటమే కాకుండా, శబ్ద ప్రశాంతతకు తోడ్పడతాయి. ఈ వినూత్న ఉత్పత్తులు ఇంటీరియర్‌లకు అధునాతనతను జోడించడమే కాకుండా ప్రత్యేకమైన పరిష్కారాలను అందించడంలో సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది.సూరత్ విమానాశ్రయం యొక్క కొత్త టెర్మినల్ భవనం కోసం అందించబడిన ముఖ్య ఉత్పత్తులలో లక్సలోన్ 300%జ% లీనియర్ రోల్-ఫార్మ్డ్ మెటల్ సీలింగ్ ఒకటి. కలపతో చేసినట్లు కనపడే ఈ మెటీరియల్, చెక్క సౌందర్యం, వెచ్చదనాన్ని, మెటల్ యొక్క మన్నికతో మిళితమై ఉంటుంది. సౌందర్యం మరియు స్థితిస్థాపకత ప్రధానంగా విమానాశ్రయ టెర్మినల్ కోసం ఖచ్చితమైన సమతుల్యతను ఈ ఉత్పత్తులు అందిస్తాయి.హంటర్ డగ్లస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ పి.కె. సుందర మూర్తి మాట్లాడుతూ, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, గోవాతో సహా దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన విమానాశ్రయాలను అకర్షణీయంగా రూపొందించటానికి అవసరమైన నిర్మాణ పరిష్కారాలను అందించే నమ్మకమైన మరియు వినూత్న భాగస్వామిగా హంటర్ డగ్లస్ అవతరించిందని అన్నారు. ఇప్పుడు, ఈ రెండు ప్రాజెక్టులు హంటర్ డగ్లస్ యొక్క వినూత్న పనితనానికి సాక్ష్యంగా నిలుస్తాయని ఆయన చెప్పారు. శ్రీ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ, ఈ రెండు ప్రతిష్టాత్మక



ప్రాజెక్ట్‌లలో అధునాతనతను, ఆకర్షణీయతను అద్భుతంగా సమ్మిళితం చేసినందుకు హంటర్ డగ్లస్ బృందానికి అభినందనలు తెలిపారు. విండో బ్లైండ్‌లు, రోలర్ షేడ్స్, మెటల్ సీలింగ్‌లు, క్లాడింగ్‌లు, సన్‌షేడ్ వంటి వివిధ ఉత్పత్తులను హంటర్ డగ్లస్ తయారు చేస్తుంది. ఆధునిక విమానాశ్రయాల యొక్క విభిన్న అవసరాలను తీర్చడంలో బహుముఖ ప్రజ్ఞ మరియు నిబద్ధతను ఈ ఉత్పత్తులు చాటుతున్నాయి. గ్రౌండ్ సపోర్ట్ సౌకర్యాలను సిద్ధం చేయడంలో భాగస్వాములుగా, హంటర్ డగ్లస్ గతంలో పంజాబ్‌లోని అంబాలా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో రాఫెల్ ఫైటర్ జెట్ హ్యాంగర్ కోసం '%ూబఇఖశ్రీశీఅ 300జ%' లీనియర్ మెటల్ సీలింగ్‌ను సరఫరా చేసి అమర్చారు.

చిత్తూరు ఆసుపత్రిని ప్రైవేట్ పరం చేయొద్దు

జెసికి టిడిపి నేతలు వినతి

విశాలాంధ్రం – చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు లోని ప్రభుత్వ వైద్యశాల కొన్ని సంవత్సరాలుగా పేద ప్రజలకు అనేక వైద్య సేవలను అందిస్తూ ప్రజలకు సౌకర్యవంతముగా ఉన్న చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలను కార్పొరేట్ సంస్థ అయిన అపోలో సంస్థకు అప్పగించాలని వైసిపి ప్రభుత్వం నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడిపి నేతలు తెలిపారు. ఇది దారుణం దుర్మార్గమని అపోలో సంస్థకు అప్పగించాలనే వైసిపి ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే నిలుపుదల చేయాలని చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ను పలువురు టిడిపి నేతలు కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, చిత్తూరు పార్లమెంటు క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మే షాక్, పూతలపట్టు నియోజవర్గ బీసీల అధ్యక్షులు ధరణి ప్రకాష్, చిత్తూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు శశికర్ బాబు,చిత్తూరు పార్లమెంట్ బీసీలు ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, కంద సామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీల వ్యతిరేకి చంద్రబాబు :నారాయణస్వామి

విశాలాంధ్ర - కార్వేటినగరం: ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పూర్తి వ్యతిరేఖి చంద్రబాబు నాయడని, బడుగు బలహీన వర్గాల ఎదుగుదల ఓర్వలేని వాడు చంద్రబాబు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం పుత్తూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ చంద్రబాబుకు ఎస్సీ, ఎస్టీ, బీసీల అభివృద్ధికి వ్యతిరేఖి అని, వారి ఎదుగుల బాబుకు గిట్టదన్నారు. ఆరోగ్యప్రధాత డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి పేదలక కోసం ప్రవేశ పెట్టిన ఆరోగ్యబిల్లులు చెల్లించడంలో చంద్రబాబు అసమర్ధుడిగా నిలిచారని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి 3257 రోగాలను ఆర్యోశ్రీలో చేర్చి పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతున్నారని అన్నారు. ఇందులో ఆరోగ్య ఆశరా కింద 1510 వ్యాధులను చేర్చారని గుర్తు చేశారు. గతంలో రూ. 5లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీని రూ.25 లక్షలకు పెంచి ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు పేదలకు పెద్ద దిక్కుగా సీఎం జగన్మోహన్రెడ్డి నిలిచి పోయారని అన్నారు. అలాగే చెన్నై, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా ఆరోగ్యశ్రీ వర్తింప చేసి ఉచిత వైద్యం అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గతం ప్రభుత్వంలో ఏడాదికి రూ.1094 కోట్లు ఖర్చుపెట్టగా వైఎస్సార్సీపీ ప్రభుత్వం రూ. 1100 కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. సామాజిక వర్గం కోసం పోరాటం చేస్తున్నారని ఆరోపించారు. కమ్మసామాజిక వర్గంలో పేదలు కూడా అన్ని సంక్షేమ పథకాలను అందుకుంటున్నారని, వారు కూడా బాబును అస్యహించుకునే రోజులు దగ్గర పడుతున్నాయని హెచ్చరించారు. ఎస్సీ ఎమ్మెల్యేలు వెళ్లిన రోడ్లపై పసుపునీరు, పేడ చల్లి శుద్ధి చేయిస్తున్న చంద్రబాబును నమ్మి ఎమ్మెల్యే టికెట్ల కోసం వెళ్తుతున్న ఎస్సీ నాయకులకు బాబు దగ్గర అదే అవమానం తప్పదని గుర్తు చేశారు. అంబేద్కర్ భావజాలాలు కలిగిన జగనన్న విజయవాడ నడి బొడ్డులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి సిద్ధం చేస్తున్నారని తెలిపారు. ఎల్లోమీడియా, పవన్కళ్యాణను చెప్పమంటున్నా... జగనన్న చేసిన నేరమేంటీ... పేదలకు మెరుగైన విద్య, వైద్యం అందించడం నేరమా.డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేయడం నేరమా... రైతులకు రుణమాఫీ చేయడం నేరమా, అని వారిని చెప్పాలని డిమాండ్ చేశారు. బాబు అధికారం కోసం పోరాడుతున్న టీడీపీ ఎస్సీ నాయకులకు విజ్ఞప్తి చేస్తున్న ఎస్సీలకు ఆర్థిక, సామాజిక న్యాయాన్ని కల్పిస్తున్నది ఎవ్వరో తెలుసుకోవాలని సూచించారు. తాను 2024 ఎన్నికల్లో 53 శాతంతో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. రామోజీరావు, రాధాకృష్ణ, టీవీ-5, దత్తపుత్రుడు పవన్కళ్యాణ్ ఏకమై వచ్చి జగనన్న చేతి వెంట్రుకలు కూడా తీసుకో లేరని మంత్రి హెచ్చరించారు.

పాలన సులభతరం చేయడానికే సచివాలయ వ్యవస్థ:జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రభుత్వ సేవలను ప్రజలు సులభతరంగా పొందడానికి, పరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లేందుకు గ్రామ/వార్డ్ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో ఉద్యోగుల నియామకాలను చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందనిమ్ జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. సోమవారం చిత్తూరులోని దుర్గా నగర్ కాలనీలో గల సీఎంఎస్ఎస్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు నాలుగు రోజులు పాటు డిజిటలైజేషన్, సుస్థిరాభివృద్ధి, సర్వీస్ రూల్స్ గురించి నిర్వహించే సదస్సును జెడ్ పి చైర్మన్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డి ఎల్ డి ఓ రవికుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్ పి చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లక్ష మందికి పైగా ఉద్యోగాలను ఏకకాలంలో కల్పించి గ్రామీణ స్థాయిలో ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థలో వ్యవసాయ అనుబంధ శాఖలు, సంక్షేమ, పారిశుద్ధ్య, రెవెన్యూ శాఖ మొదలగు శాఖల ఉద్యోగులను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలను విస్తృత పరిచేందుకు మరింతగా మార్పులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని, ఇప్పటికే సచివాలయ వ్యవస్థ గ్రామీణ పరిపాలనలో ఒక నూతన ఒరవడిని సృష్టించిందని, ఈ వ్యవస్థ ద్వారా ఇప్పటికే డిజిటలైజేషన్ కార్యక్రమ వేగవంతంగా జరుగుతోందని, సర్వీస్ రూల్స్ ఉద్యోగులకు చాలా ముఖ్యమని వీటన్నిటికీ సంబంధించి ప్రతి ఉద్యోగి అవగాహన ఏర్పరచు కోవాలని, ఇందుకు ఈ శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అత్యంత పారదర్శకంగా అన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులందరికీ చేర్చడం జరుగుతుందన్నదని, ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు ఈ వ్యవస్థ పని తీరును పరిశీలించడం జరిగిందన్నారు.జిల్లా పరిషత్ సీఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్న సచివాలయ ఉద్యోగులు సుస్థిరాభివృద్ధి సూచికలు, డిజిటలైజేషన్, సర్వీస్ రూల్స్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఇంకా ఉందని, క్షేత్ర స్థాయిలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ రవికుమార్, టిసిఐఎల్ కార్యదర్శి లలితమ్మ జిల్లాలోని 31 మండలాల నుంచి పలువురు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పుత్తూరు విద్యార్థి కవితకు ప్రజ్ఞా పురస్కారం



విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ ఎస్ ఆర్ ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రజ్ఞా పుస్కారం 2023 మూడులో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొందిన ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని డిఎస్ కవితను సోమవారం మధ్యాహ్నం ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసులు రెడ్డి అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల్లో అత్యధికంగా మార్పులు సాధించిన వారికి గత శనివారం అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ప్రజ్ఞ పురస్కరించుకొని అందజేశారు. బీకాం జనరల్ రాష్ట్ర స్థాయిలో ఎస్ ఆర్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరు విద్యార్థిని డిఎస్ కవిత ద్వితీయ స్థానం పొంది కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీ పోలా భాస్కర్ చేతులు మీదగా జ్ఞాపిక ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు కవితను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టి నరసింహులు డాక్టర్లు దేవికి వాసవి తిరుమలయ్య గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ కస్టమర్స్ - ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా

కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-తిరుపతి: అగ్రిగోల్డ్ కస్టమర్స్ - ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చాము, తిరుపతి లో బెల్లం కొండ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగినది, అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ చెప్పు సి ఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మా సమస్యను పరిష్కరిస్తా మని 906, కోట్లు ఇచ్చి భాదితులను గాలికి వదిలేశారు, మా అసోసియేషన్ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వర్ రావు దిశ నిర్దేశం ప్రకారం ఎవరికీ ఓటు వేయమంటే వారికీ మా భాధితుల ఓట్లు వేయాలని ధృఢ నిశ్చయముతో వున్నాము, అన్ని లలో 20000, వేలమంది ఫ్లాట్స్ కోని డబ్బులు కట్టి వున్నాము, వెంటనే ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ చేయాలని, మా సమస్య పరిష్కారం చేయకుంటే గతములో జరిగిన పరిణామాలు పునరావృతం అవుతాయనని హెచ్చరిక చేశారు, పాల్గొన్నవారు బెల్లం కొండ శ్రీనివాస్ కే జయచంద్ర కే జయంతి మహమ్మద్ అలీ, సుశీల, లక్ష్మి దేవి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన సిడిపిఓ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని కురివికుప్పం అంగన్వాడీ కేంద్రాన్ని కార్వేటినగరం ప్రాజెక్టు అధికారిణి పద్మసునంద సోమవారం పరిశీలించారు. ఇటీవల స్థానిక సర్పంచ్ అబ్బులు రెడ్డి అంగన్వాడీ కేంద్రం నిర్వాహణ సరిగా లేదని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. ఈనేపథ్యంలో సిడిపిఓ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.అంగన్వాడీ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని,సరైన పద్ధతుల్లో పౌష్టికాహారం లబ్ధిదారులకు అందించాలని క్షేత్రస్థాయి సిబ్బంది ని ఆదేశించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అన్వాడీ కేంద్రాల్లో కొన్ని చోట్ల సిబ్బంది సమ్మెలో ఉన్నందున కొంత సమస్య ఏర్పడింది.ప్రస్తుతానికి వెలుగు,సచివాలయ సిబ్బంది నిర్వహణ సాగుతున్న క్రమంలో సమస్య తలెత్తకుండా చూస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ లు శకుంతల,భారతి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా లతో హోరెత్తిన కలెక్టరేట్

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లా కలెక్టరేట్ సోమవారం ధర్నాలతో హోరెత్తింది. విద్యార్థులకు వసతి దీవెన విద్యా దీవెన నిధులను వెంటనే విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు ధర్నా చేపట్టారు . న్యాయవాదుల హక్కులకు భంగం కలిగే విధంగా ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పలువురు లాయర్లు ఆందోళన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కార్పొరేషన్లకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో కలెక్టర్ కార్యాలయం ధర్నాలతో హోరెత్తింది. ఈ ధర్నా కార్యక్రమంలో పలు టిఎన్ఎస్ఎఫ్ నేతల విద్యార్థులు, చిత్తూరులోని పలువురు న్యాయవాదులు, బిజెపి నేతలు పాల్గొన్నారు.

నేడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని డిసెంబరు 19వ తేదీన మంగళవారంనాడు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. డిసెంబరు 19న ఉదయం 6 నుండి ఉదయం 10 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆలయంలోని ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి వేస్తారు. శుద్ధి పూర్తి అయిన అనంతరం నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఉదయం 10.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా అష్టదళ పాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.